Digital, tmedia.net.in

# టీ-మీడియా

మెయిన్ ఎడిషన్

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 336
పేజీలు : 3
ఆదివారం 12.07.2026

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## ఎస్. జానకి మృతి పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సంతాపం



**టి మీడియా , జూలై 11, హైదరాబాద్ బ్యూరో:** ప్రముఖ గాయని ఎస్. జానకి మృతి పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. దక్షిణ భారత సినీ సంగీత ప్రపంచంలో జానకి తన గళమాధుర్యంతో సంగీతాభిమానుల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని తెలిపారు. అనేక చిత్రాల్లో పాత్ర సన్నివేశాలకు, సందర్భాలకు అనుగుణంగా నవరసాలను పలికిస్తూ పాడిన పాటలు శ్రోతలను మంత్ర ముగ్ధులను చేశాయని పేర్కొన్నారు. వారు తెలుగు వారు కావడం తెలుగు ప్రజలకు గర్వకారణమని పేర్కొన్నారు. తెలుగు, తమిళం, హిందీతో పాటుగా మొత్తం 17 భాషల్లో 50 వేలకు పైగా పాటలు పాడి ఎన్నో జాతీయ పురస్కారాలు అందుకున్నారని గుర్తుచేశారు. జానకమ్మ గారి మరణం భారతీయ చలన చిత్ర పరిశ్రమకే కాకుండా కోట్లాది సంగీతాభిమానులకు తీరని లోటు అని పేర్కొన్నారు. భగవంతుడు వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థిస్తూ జానకి గారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి గారు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# వియత్నాంలో మునిగిన భారత పర్యాటకుల బోటు

- గల్లంతైనవారిలో ఏపీ, తెలంగాణ టూరిస్టులు
- 15 మంది మృతి





**టి మీడియా , జూలై 11, ఢిల్లీ బ్యూరో :** వియత్నాంలో భారీ విషాదం జరిగింది. భారత టూరిస్టులు ప్రయాణిస్తున్న బోటు ఒకటి నీట మునిగింది. ఈ ప్రమాదంలో పర్యాటకులు గల్లంతయ్యారు. వియత్నాంలోని ఫు క్యాక్ ద్వీపం సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. ఇందులో తెలుగువారు కూడా ఉన్నారు. ఈ మేరకు వియత్నాం హనోయిలోని భారత రాయబార కార్యాలయం తెలిపింది. ప్రమాదం గురించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉందని ఎక్స్?లో పోస్టు షేర్ చేసింది. ఈ ప్రమాదంలో ఇప్పటి వరకు 15 మంది చనిపోయినట్లు తెలుస్తోంది. అందులో తెలుగువారు కూడా ఉన్నారు. అలాగే తీవ్ర అస్వస్థతకు గురైన మరో 21 మంది ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

### ప్రమాదంలో తెలుగు రాష్ట్రాలకు చెందిన టూరిస్టులు!

ఇటీవల ఓ మొబైల్ కంపెనీ 250 మందితో కూడిన ఒక బృందాన్ని భారత్ నుంచి వియత్నాం పర్యటనకు తీసుకెళ్లింది. వీళ్లంతా మొబైల్ కంపెనీకి చెందిన డిస్ట్రిబ్యూటర్లుగా తెలుస్తోంది. అయితే ఇందులో 40 మంది తెలంగాణ, 35 మంది ఆంధ్రప్రదేశ్?కు చెందిన మొబైల్ డిస్ట్రిబ్యూటర్లు ఉన్నారు. వియత్నాం వార్తా పోర్టల్ 'వీఎన్ ఎక్స్‌ప్రెస్ ఇంటర్నేషనల్' కథనం ప్రకారం, టూర్?లో భాగంగా ఇవాళ మధ్యాహ్నం మూడు బృందాలుగా విహార యాత్రకు వెళ్లారు.అందులో 32 మంది భారతీయ పర్యాటకులు, నలుగురు సిబ్బందితో ఓ స్పీడ్ బోటు 'హాన్ మే రుట్' నుంచి 'ఆన్ థోయ్' రేవుకు బయల్దేరింది. అయితే మార్గ మధ్యలో హాన్ మే రుట్ న్గోయ్ వద్ద తీరానికి సుమారు 400 మీటర్ల దూరంలో బోటు బోల్తా పడింది. దీంతో బోటులోని ప్రయాణికులు సముద్రంలో మునిగిపోయారు. వెంటనే సమీపంలోని టూరిస్టు బోటు నిర్వాహకులు సహాయం కోసం అక్కడికి చేరుకున్నారని ఆ వార్తా పోర్టల్ పేర్కొంది.

"వియత్నాంలోని ఫు క్వాక్ ద్వీపం సమీపంలో భారత పర్యాటకులతో వెళ్తున్న ఒక పడవ బోల్తా పడింది. ఈ ప్రమాదం అత్యంత విచారకరం. స్థానిక అధికారులు ముమ్మరంగా సహాయక చర్యలు చేపడుతున్నారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు, ఎంతమంది పర్యాటకులు ఉన్నారు అనే పూర్తి వివరాలను సేకరిస్తున్నాం" ---- వియత్నాంలోని భారత రాయబార కార్యాలయం

### కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు!

ఈ ప్రమాదంపై సమాచారం, సహాయం అందించేందుకు అధికారులు కంట్రోల్ రూమ్?ల ఏర్పాటు చేశారు. హనోయిలోని భారత రాయబార కార్యాలయంతోపాటు హో చి మిన్ సిటీలోని భారత కాన్సులేట్ జనరల్ ఆఫీస్?లోనర్నీ కంట్రోల్ రూమ్?లు ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. బాధితుల కుటుంబాలకు సమాచారం, సహాయం కోసం భారత దౌత్య కార్యాలయం హెల్ప్?లైన్ నెంబర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. సహాయం కోసం డయల్ చేయాల్సిన హెల్ప్?లైన్ నెంబర్లు
084 36 281 7930084 91 552 37 14084 33 452 0414084 91 308 9165

### ముమ్మరంగా సహాయక చర్యలు

ప్రమాదం జరిగిన వెంటనే స్థానిక కోస్ట్ గార్డు, విపత్తు నిర్వహణ బృందాలు సహాయక చర్యలను చేపట్టాయి. ప్రమాద తీవ్రతను గమనించిన సమీపంలోని ఇతర పర్యాటక బోట్ల నిర్వాహకులు సైతం రెస్క్యూ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. బోటు పూర్తిగా తలక్రిందులుగా బోల్తా పడటంతో చాలా మంది పర్యాటకులు లోపలి భాగంలోనే చిక్కుకుపోయినట్లు తెలుస్తోంది. ఇప్పటికే కొందరిని రెస్క్యూ సిబ్బంది బయటకి తీశారు. ఇదిలా ఉండగా, సహాయక చర్యలకు వాతావరణ పరిస్థితులు కూడా ఒక ప్రధాన అడ్డంకిగా మారిన పరిస్థితి నెలకొంది. ప్రమాదం జరిగిన సమయంలో ఆన్ థోయ్ తీర ప్రాంతంలో అలల ఉధృతి ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. అలాంటి ప్రమాదకర పరిస్థితుల్లోనూ బోటును నడపడం వల్లే ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.





గతేడాది హాలాంగ్ బేలో ప్రమాదం

వియత్నాంలో సరిగ్గా ఏడాది క్రితం ఇలాంటి పడవ ప్రమాదమే ఒకటి జరిగింది. 2025 జులైలో వియత్నాంలోని అత్యంత ప్రసిద్ధ పర్యాటక ప్రాంతమైన హాలాంగ్ బేలో భారీ ప్రమాదం సంభవించింది. 48 మంది పర్యాటకులతో ప్రయాణిస్తున్న ఒక బోటు తుపాను వల్ల వచ్చిన బలమైన గాలులతో సముద్రంలో మునిగిపోయింది. ఆ ప్రమాదంలో 20 మంది పిల్లలతో సహా మొత్తం 35 మంది పర్యాటకులు ప్రాణాలు చనిపోయారు. ఈ ఘటన గతేడాది ప్రపంచవ్యాప్తంగా సంచలనంగా మారింది. హాలాంగ్ బే ప్రమాదం వియత్నాం దేశంలో పర్యాటక బోట్ల భద్రతా ప్రమాణాలపై అంతర్జాతీయంగా తీవ్ర చర్చకు దారితీసింది. ఆ ఘటన జరిగి ఏడాది గడవక ముందే, ఇప్పుడు మళ్లీ ఫు క్వాక్ ద్వీపం వద్ద భారత పర్యాటకులతో వెళ్తున్న బోటు ప్రమాదానికి గురికావడం వల్ల పర్యాటకులు మళ్లీ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఆరు హత్యల

## నిందితుడిని అప్పగించాలని స్థానికుల డిమాండ్









- రూ.2 లక్షల రివార్డు ప్రకటించిన పోలీసులు

**టి మీడియా , జూలై 11, రంగారెడ్డి :** ఆరుగురు అమాయకుల ప్రాణాలు పొట్టన పెట్టుకున్న నిందితుడు రాజ్?కుమార్?ను వెంటనే అరెస్ట్? చేసి కఠిన చర్యలు చేపట్టాలని మృతుల బంధువులు, స్థానికులు డిమాండ్ చేశారు. ఈ మేరకు షాబాద్? పోలీస్? స్టేషన్? ఎదుట రహదారిపై బైఠాయించారు. దీంతో రంగారెడ్డి జిల్లా షాబాద్ పోలీస్‌స్టేషన్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. నిందితుడిని తమకు అప్పగించాలన్నారు. పోలీస్‌స్టేషన్ వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే కాలే యాదయ్యతో స్థానికులు వాగ్వాదానికి దిగారు.

ప్రభుత్వం ఆదుకుంటుంది

పోలీసుల వైఖరిని ఖండిస్తూ స్థానికులు నినాదాలు చేశారు. రాజ్?కుమార్?ను వెంటనే అరెస్టు చేయకపోతే మరొకరి ప్రాణాలు తీసే అవకాశం ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి షాబాద్ పీఎస్? వద్దకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని ఆయన హామీ ఇచ్చారు.

### రూ.2 లక్షల రివార్డు

మరోవైపు నిందితుడిని పట్టుకునేందుకు 10 ప్రత్యేక పోలీసు బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. రాజ్‌కుమార్ ఆచూకీ చెబితే రూ.2 లక్షలు ఇస్తామని పోలీసుల ప్రకటించారు. నిందితుడి సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్న పోలీసులు రాజ్‌కుమార్ గురించి తెలిస్తే 8712665324కు సమాచారం ఇవ్వాలని కోరారు. ఆరుగురిని చంపి సెల్ఫ్ డ్రైవ్ రెంటల్ కారులో నిందితుడు పరారయ్యాడు. సాంకేతిక ఆధారాలు, సీసీ ఫుటేజ్, టోల్‌ప్లాజా వివరాల ఆధారంగా దర్యాప్తు వేగవంతం చేశారు.

### నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలి

ఆరుగురి హత్యల ఘటనపై స్పందించిన మంత్రి సీతక్క తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాజస్థాన్ పర్యటనలో ఉన్న మంత్రి సీతక్క ఫ్యూచర్ సిటీ సీపీ తరుణ్ జోషితో ఫోన్‌లో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. కేసు దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని సీతక్క తెలిపారు.

# క్రిమినల్ మనస్తత్వం ఉండేవారు సోషల్ మీడియాను

- వేదికగా చేసుకుంటున్నారు: చంద్రబాబు



**టి మీడియా , జూలై 11, అమరావతి బ్యూరో :** హిట్, రన్ అండ్ ఎస్కేప్ గొడ్డలి పార్టీ అధినేత నైజమని ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్వజమెత్తారు. క్రిమినల్ మనస్తత్వం ఉండే వారు సోషల్ మీడియాను వేదికగా చేసుకుంటున్నారని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో ముఖ్యమంత్రి చంద్రబాబు ముచ్చటించారు.ప్రభుత్వాన్ని, నేతల్ని లక్ష్యంగా చేసుకుని విషప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఇక్కడ సంఘటనలు చేయించి, వెళ్లి బెంగుళూరులో దాక్కుంటున్నారని మండిపడ్డారు. ఏదో ఒక అరాచకం సృష్టించటం కోసం టీడీపీ నేతల్ని ట్రాప్ చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఆధ్యాత్మికత, టెక్నాలజీ ఈ సైకోయిజానికి పరిష్కారమని తెలిపారు. ఇలాంటి సైకో మనస్తత్వ ఘటనే తెలంగాణలో ఆరుగురు హత్యకు దారి తీసిందన్నారు.పోక్సో కేసు పెట్టారని కేసు పెట్టిన వారిని, తనకు సహకరించలేదని సొంత కుటుంబసభ్యుల్ని చంపేశాడన్నారు. గొడ్డలి పార్టీ అధినేతకు, ఈ హంతకుడి మనస్తత్వానికి దగ్గర పోలికలు ఉన్నాయన్నారు. ఇద్దరి మనస్తత్వాలు ఇంచుమించు ఒక్కటేనన్న సీఎం చంద్రబాబు కన్నతల్లి, సొంత చెల్లి, బాబాయ్ వ్యవహారాలు ఇందుకు ఉదాహరణ అని వ్యాఖ్యానించారు.

### తాత ముత్తాతల నుంచీ ఇదే వైఖరి

గొడ్డలి, సోషల్ మీడియా ద్వారా విష ప్రచారాన్నే జగన్ నమ్ముకున్నారన్న చంద్రబాబు, ప్రజలకు సాంకేతికతతో పాటు ఆధ్యాత్మికత ఎంతో అవసరం అన్నారు. అప్పుడే ఏది నిజమో తెలుసుకుని, మంచి, చెడులు బేరీజు

మిగతా 3లో..

## కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ సూచనలే పాటిస్తాం

3లో..

# భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యతగా చేపట్టాలి

- మంత్రి పొంగులేటి
- సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి

**టి మీడియా , జూలై 11, ఖమ్మం:** భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే రాష్ట్రవ్యాప్తంగా భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు.భూ రీ-సర్వే, భూ భారతి అమలు, సదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లు, 2బీహెచ్‌కే ఇళ్ల పంపిణీ, పాఠశాల విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ తదితర అంశాలపై మంత్రి, శనివారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణిని రద్దు చేసి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని, రైతుల భూములకు పూర్తి భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. భూ భారతి అమల్లోకి వచ్చి 15 నెలలు పూర్తయినా ప్రజల అంచనాలకు పూర్తిస్థాయిలో చేరలేకపోయామని తెలిపారు.ధరణి కాలంలో పెండింగ్‌లో ఉన్న 9.26 లక్షల సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం కోసం భూ భారతిలో అవకాశం కల్పించి, హైకోర్టు సమస్యను కూడా పరిష్కరించినప్పటికీ అధిక సంఖ్యలో దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయనే అభిప్రాయం ప్రజల్లో ఉందని, తిరస్కరణ లకు గల కారణాలను గుర్తించి పరిష్కరించా లని అధికారులను ఆదేశించారు.భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే భూ రీ-సర్వే తప్పనిసరి అని మేధావులు సూచించడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇందు కోసం శిక్షణ పొందిన లైసెన్స్ సర్వేయర్ల సేవలను




వినియోగించుకోవాలని, రెగ్యులర్ సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. లైసెన్స్ సర్వేయర్లకు ఉద్యోగం లేదా రెగ్యులరైజేషన్ హామీ ఇవ్వలేదని

మిగతా 3లో..



# హత్యలపై స్పందించిన మంత్రి సీతక్క..

- నిందితులపై కఠిన చర్యలకు ఆదేశం



**టి మీడియా , జూలై 11, హైదరాబాద్ బ్యూరో:** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం దైవాలగూడ ప్రాంతాల్లో జరిగిన అత్యంత కిరాతకమైన ఆరుగురి హత్యలపై రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాజస్థాన్ అధికారిక పర్యటనలో ఉన్న మంత్రి, ఈ ఘోర ఘటన వివరాలు తెలియగానే తక్షణమే స్పందించారు. సంబంధిత పోలీస్ కమిషనర్‌తో ఫోన్ ద్వారా మాట్లాడి ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించారు. సమాజం తలదించుకునేలా ఈ దారుణానికి ఒడిగట్టిన నిందితుడిపై అత్యంత కఠినమైన సెక్షన్ల కింద చర్యలు తీసుకోవాలని, కేసు దర్యాప్తును రికార్డు సమయంలో వేగవంతం చేయాలని పోలీసు ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు. ఈ దారుణ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని మంత్రి సీతక్క భరోసా ఇచ్చారు. బాధితుల బంధువులకు తక్షణం అవసరమైన సహాయం అందించాలని, వారికి మానసిక-సామాజిక తోడ్పాటు కల్పించాలని మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో మహిళలు, పిల్లల భద్రతకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఇలాంటి అనాగరిక నేరాలకు పాల్పడే నేరస్థులు ఎంతటి వారైనా చట్టం నుంచి తప్పించుకోలేరని సీతక్క తీవ్రంగా హెచ్చరించారు. బాధితులకు పూర్తి న్యాయం జరిగే వరకు ప్రభుత్వం అప్రమత్తంగా ఉంటుందని స్పష్టం చేశారు.

# ఢిల్లీ తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

- మృతుల్లో తెలంగాణ వారు లేరని నిర్ధరణ



**టి మీడియా , జూలై 11, హైదరాబాద్ బ్యూరో:** వియత్నాంలో పర్యాటకుల బోటు ప్రమాదంలో 15 మంది మృతి చెందారు. వియత్నాంలోని ఫు క్వోక్ ద్వీపం సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. మొబైల్ కంపెనీ తరఫున వెళ్లిన ఇటీవల ఓ బృందం భారత్ నుంచి వియత్నాం పర్యటనకు వెళ్లింది. సదరు కంపెనీ 250 మంది డిస్ట్రిబ్యూటర్లను తీసుకెళ్లింది. ఇందులో 40 మంది తెలంగాణ, 35 మంది ఏపీకి చెందిన మొబైల్ డిస్ట్రిబ్యూటర్లు ఉన్నారు. అయితే మృతుల్లో తెలంగాణ వారు ఎవరూ లేరు. చనిపోయిన వారిలో తమిళనాడుకు చెందిన వారు 10, ఏపీకి చెందిన వారు 3, కేరళ వాసులు ఇద్దరున్నాయి. ఈ మేరకు వియత్నాంలోని భారత ఎంబసీ ఎక్స్?లో పోస్టు చేసింది. అయితే ఆసుపత్రిలో చేరిన వారిలో తెలంగాణ వాసులో ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.

ప్రభుత్వం అండగా ఉంటుంది : వియత్నాం బోటు ప్రమాదంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంపై పూర్తి వివరాలు తెలుసుకునేందుకు వియత్నాంలోని భారత ఎంబసీని సంప్రదించాలని సీఎస్‌ను ఆదేశించారు. క్షతగాత్రులకు వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాధితులకు తమ ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని రేవంత్‌రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ మేరకు సీఎంవో ఎక్స్?లో ట్వీట్ చేసింది.

### ఢిల్లీలో తెలంగాణ భవన్?లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వియత్నాం బోటు ప్రమాదంపై తెలంగాణ ప్రభుత్వం ఢిల్లీలో తెలంగాణ భవన్?లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసింది. ఇందులో నలుగురు అధికారులు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేశారు. ఏదైనా సమాచారం కావలసిన వారు 9885371189, 7997959754, 9989654807, 7997959779 నెంబర్లలో సంప్రదించాలని అధికారులు సూచించారు.

**అధికారులతో నిరంతరం సమన్వయం**

మరోవైపు వియత్నాం ప్రమాదంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పందించారు. పడవ ప్రమాదంలో భారతీయులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత హృదయవిదారకమని, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. బాధితులకు అండగా భారత దౌత్య కార్యాలయాలు చురుగ్గా పనిచేస్తున్నారని, వారు స్థానిక అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటున్నట్లు వివరించారు. ఈ విషయాన్ని ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

# రైల్వే పట్టాలపై అనుమానాస్పద మరణాలు

- ఆ చావులు 'మిస్టరీ'గా మిగిలిపోవాల్సిందేనా?

**టి మీడియా , జూలై 11, హైదరాబాద్ బ్యూరో :**

చర్లపల్లి రైల్వే పట్టాలపై ఐటీ ఉద్యోగిని విజయరెడ్డి తన ఇద్దరు పిల్లలతో కలిసి ఆత్మహత్య చేసుకున్న ఘటన అప్పట్లో సంచలనం సృష్టించింది. ఆ కుటుంబంలో ఆర్థిక లేదా గృహపరమైన సమస్యలు ఉన్నట్లు ఎటువంటి ఆనవాళ్లు లేవు. చదువులో రాణిస్తున్న పిల్లలతో సహా ప్రాణాలు తీసుకోవాలన్న వారి నిర్ణయం ఇప్పటికీ ఒక మిస్టరీగానే మిగిలిపోయింది. మరొక ఘటనలో, రవికుమార్, శిరీష అనే దంపతులు బీబీనగర్ నుంచి ఘట్‌కేసర్ మధ్య రైల్వే పట్టాలపై ఆత్మహత్య చేసుకున్నారు. వారికి అప్పులు ఉన్నప్పటికీ, వాటిని తీర్చుకునే మానసిక ధైర్యం వారికి ఉందని బంధువులు చెబుతున్నారు. నగలు తాకట్టు పెట్టి కొనుగోలు చేసిన 'రెడీమిక్స్' వాహనం వల్ల కలిగిన ఒత్తిడి, మత మార్పిడికి సంబంధించిన స్థానిక ఒత్తిడి వారిని ఆత్మహత్యకు పురికొల్పాయని ఆరోపణలు ఉన్నాయి. అయితే, ఈ సమస్యలే వారి ఆత్మహత్యకు కారణమని పోలీసులు భావించడం లేదు. సికింద్రాబాద్ జీఆర్పీ పరిధిలో వివిధ కారణాల వల్ల ప్రతి సంవత్సరం సుమారు 1,300 మరణాలు రైల్వే పట్టాలపై నమోదవుతున్నాయి, వీటిలో ఎక్కువ భాగం ప్రమాదాలు, ఆత్మహత్యలే ఉంటాయి. దీర్ఘకాలిక కడుపు నొప్పి, కుటుంబ తగాదాలు, ఆర్థిక ఇబ్బందులు, వివాహేతర సంబంధాల వంటి కారణాల వల్ల ఆత్మహత్యలు జరుగుతున్నాయని బంధువులు, కుటుంబ సభ్యులు చెబుతున్నారు. వేగంగా దూసుకొచ్చే రైళ్ల ముందు వ్యక్తులు పడి ప్రాణాలు తీసుకున్నప్పుడు, మృతుల వివరాలను గుర్తించి వారి మృతదేహాలను బంధువులకు అప్పగించడం ఒక క్లిష్టమైన సవాలుగా మారుతుంది.

**వాస్తవాలను నిర్ధారించడం కష్టం**

సికింద్రాబాద్ జీఆర్పీ పరిధిలో 2025లో నమోదైన 1,317 మరణాలలో 529 ఆత్మహత్యలేనని పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ ఏడాది మొదటి ఆరు నెలల్లోనే 258 మంది ఆత్మహత్య చేసుకున్నారు. పైకి చిన్నవిగా కనిపించే కారణాలతో కొందరు ప్రాణాలు తీసుకున్నప్పటికీ, వారు అనుభవించే అంతర్గత వేదన తరచుగా భరించలేనిదిగా ఉంటుందని ఒక రైల్వే సబ్‌ఇన్‌స్పెక్టర్ వివరించారు. 90 శాతం ఆత్మహత్య కేసుల వెనుక ఉన్న అసలు పరిస్థితులను నిర్ధారించడం కష్టంగా మారుతోంది. సిబ్బంది కొరత, పక్కా ఆధారాలు లేకపోవడం వల్ల లోతైన దర్యాప్తునకు ఆటంకం కలుగుతోందని ఒక కానిస్టేబుల్ ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవాలు తెలిసినప్పటికీ, బయటపడితే కుటుంబ పరువు పోతుందనే భయంతో కొందరు మౌనంగా ఉండిపోతున్నారని వివరించారు.

**ముందస్తు గుర్తింపుతో ప్రాణాలను కాపాడవచ్చు**

ఇటీవల, ఒక మహిళ రైల్వే పట్టాలపై అనుమానాస్పదంగా కనిపించింది. రైల్వే పోలీసులు ఆమెను గమనించి, అదుపులోకి తీసుకుని విచారించారు. తన భర్త వేధింపులను ఇకపై భరించలేనని చెబుతూ ఆమె కన్నీరుమున్నీరైంది. కాలు కదిలించినా లేదా ఫోన్ చూసినా భర్త అనుమానించేవాడని, దాంతో అతడితో కలిసి బతకడం కంటే మరణమే ఏకైక మార్గమని తనకు అనిపించేదని ఆమె చెప్పింది. పోలీసులు ఆమెకు కౌన్సెలింగ్ ఇచ్చి, ఆమెను కుటుంబ సభ్యులకు అప్పగించారు. రైల్వే స్టేషన్లు, పట్టాల వెంట అనుమానాస్పదంగా ప్రవర్తించే వ్యక్తులను పెట్రోలింగ్ బృందాలు నిశితంగా గమనిస్తూ విచారిస్తుంటాయి. వారి మాటల్లో ఏవైనా పొంతన లేని విషయాలు కనిపిస్తే, వారిని అదుపులోకి తీసుకుని, కౌన్సెలింగ్ ఇచ్చి, ఆ తర్వాత కుటుంబ సభ్యులతో కలుపుతారు. ఈ ప్రయత్నాల ద్వారా ప్రతి నెలా 30 నుంచి 40 మంది ప్రాణాలు కాపాడుతున్నారు.

# కారుకు కట్టి ఏటీఎం మిషన్‌ను ఈడ్చుకెళ్లిన దొంగలు

**టి మీడియా , జూలై 11, బాలాసోర్:**




ఒడిశా రాష్ట్రంలో అత్యంత సాహసోపేతమైన, విస్తుపోయే రీతిలో ఒక ఏటీఎం దోపిడీ వెలుగుచూసింది. బాలాసోర్ జిల్లాలోని తురిగడియా మార్కెట్ సమీపంలో గుర్తుతెలియని కొందరు దుండగులు సరికొత్త వ్యూహంతో ఏటీఎంను కొల్లగొట్టారు. సాధారణంగా ఏటీఎం సెంటర్లలోకి చొరబడి గ్యాస్ కట్టర్లతో మిషన్లను పగులగొట్టే దొంగలను చూసుంటాం. కానీ ఇక్కడ దొంగలు ఏకంగా హాలీవుడ్ యాక్షన్ సినిమా రేంజ్‌లో ఏటీఎం మిషన్‌నే కారుకు కట్టి పెకిలించుకుపోయారు. ఈ విచిత్రమైన దోపిడీ ఉదంతం ఇప్పుడు స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం తెల్లవారుజామున దాదాపు 2 గంటల సమయంలో దొంగలు ఈ ఘాతుకానికి పాల్పడ్డారు. పక్కా ప్లాన్‌తో వచ్చిన దుండగులు ఒక మహీంద్రా థార్ ఎస్‌యూవీ వాహనాన్ని ఏటీఎం సెంటర్ ముందుకు తీసుకొచ్చారు. ఆ కారు వెనుక భాగానికి బలమైన తాడు లేదా చైన్‌ను అమర్చి, లోపల ఉన్న 'ఇండియా వన్' ఏటీఎం మిషన్‌కు గట్టిగా కట్టేశారు. ఆ తర్వాత కారును వేగంగా ముందుకు పోనివ్వడంతో, ఆ ధాటికి ఏటీఎం మిషన్ కియోస్క్ బేస్ నుండి ఊడి బయటకు వచ్చేసింది.

# పార్టీ మార్పుల గురించి రేవంత్ ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది : కేటీఆర్



**టి మీడియా , జూలై 11, హైదరాబాద్ బ్యూరో :**

తెలంగాణ రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీకి ఏడు సీట్లు కూడా రావని, ప్రజలు ఆ పార్టీని బొంద పెట్టడం ఖాయమని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్వేలో కూడా స్పష్టంగా బీఆర్ఎస్?కు 78 సీట్లు వస్తాయని స్పష్టంగా తేలిందన్నారు. బీఆర్ఎస్?ను మొలకెత్తనివ్వబోనన్న రేవంత్ రెడ్డి జెడ్పీటీసీ ఎన్నికలు పెట్టాలని లేదా అసెంబ్లీ రద్దు చేసి మొత్తం ఎన్నికలకు సిద్ధం కావాలని డిమాండ్ చేశారు. కనీసం ఫిరాయించిన పది మంది ఎమ్మెల్యేలచే రాజీనామా చేయించి ఉపఎన్నికలకు సిద్ధం కావాలని కేటీఆర్ అన్నారు.

**తక్కువ మాట్లాడితే మంచిది**

కేసీఆర్ తయారు చేసిన సైనికుడు, ఆయనకు రక్షణ కవచంగా ఉన్న నాయకుడు హరీశ్ రావుపై పుకార్లు కొత్త కాదని వ్యాఖ్యానించారు. హరీశ్ రావు చాలా సార్లు స్పష్టంగా చెప్పారని గుర్తు చేశారు. శీలపరీక్ష పెట్టాల్సింది హరీశ్ రావుకు కాదని, రేవంత్ రెడ్డికి అని కేటీఆర్ అన్నారు. ఢిల్లీ వెళ్లి ఉదయం కాంగ్రెస్, రాత్రికి బీజేపీ కాళ్లు పట్టుకునే రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ నేతలు, హరీశ్ రావు గురించి మాట్లాడడం విడ్డూరమని ఎద్దేవా చేశారు. పార్టీ మారే విషయమై రేవంత్ రెడ్డి ఎంత తక్కువ మాట్లాడితే అంత మేలని అన్నారు. మేడిగడ్డ ఆనకట్ట వద్ద యథాతథ స్థితి కొనసాగిస్తూనే కన్నెపల్లి వద్ద నీటిని ఎత్తిపోయవచ్చని విశ్రాంత ఇంజనీర్ల సంఘం కూడా స్పష్టంగా చెప్పినప్పటికీ రేవంత్ రెడ్డికి భేషజాలు అడ్డు వస్తున్నాయని ఆక్షేపించారు.

**భయభ్రాంతులకు గురి చేసే ప్రయత్నం**

నీటిని ఎత్తిపోసేది లేదని సీఎం, మంత్రి ఉత్తమ్ తెలివితక్కువ మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అన్నారం, సుందిళ్లలో గ్రౌటింగ్ అయిపోయిందని ఇంజినీర్లు చెప్తున్నారని కేటీఆర్ తెలిపారు. నీళ్లు పుష్కలంగా ఉన్నాయని, గోదావరి బేసిన్?లోని జలాశయాలు అన్నీ నింపవచ్చని పేర్కొన్నారు. 2022 లో 247 టీఎంసీల వరద తట్టుకొని మేడిగడ్డ ఆనకట్ట మేటిగడ్డ అని నిరూపించిందని, భద్రాచలం మునిగిపోతుందని సీఎం భయభ్రాంతులకు గురి చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

**సీఎం ట్యూషన్ చెప్పించుకోవాలి**

కన్నెపల్లిలో పంపులు పూర్తి సిద్ధంగా ఉన్నా, ముఖ్యమంత్రి మాత్రం దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఇంజినీర్లతో సీఎం కనీసం ఒక్క సారైనా సమీక్ష చేశారా అని ప్రశ్నించారు. సీఎం చెప్పినట్లు నీరు లేకపోతే దిగువన ఏపీ పట్టిసీమ నుంచి ఎలా ఎత్తిపోస్తోందని కేటీఆర్ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డికి ఏ మాత్రం అవగాహన లేదని, వరద జలాలను ఎత్తిపోయడానికి కాళేశ్వరం ప్రాజెక్టు అని అంటున్నారని ఆక్షేపించారు. ఇంజినీర్లను పిలిపించుకొని సీఎం ట్యూషన్ చెప్పించుకోవాలని సూచించారు. భద్రాచలంకు ముంపు కాళేశ్వరంతో కాదు పోలవరంతో అన్నది రేవంత్ రెడ్డికి తెలియదా అని ప్రశ్నించారు. పోలవరం గురించి మాట్లాడితే గురువుకు కోపం వస్తుందని రేవంత్ రెడ్డి అనుకుంటున్నారని విమర్శించారు.

**రైతులను ఇబ్బంది పెట్టవద్దు**

సీఎం రేవంత్ రెడ్డి అతి తెలివితో సొంత ప్రాజెక్టులే నష్టమని మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పరిజ్ఞానం ఉందా అని హరీశ్ రావును ముఖ్యమంత్రి అంటున్నారని మిడిమిడి జ్ఞానం ఎవరిదో అందరికీ అర్థం అవుతోందని వ్యాఖ్యనించారు. సీఎం వ్యవహారంతో దేవుళ్లే తల పట్టుకునే పరిస్థితి వచ్చిందన్న కేటీఆర్ అబద్ధాలు చెబితే రాముడికి కూడా కోపం వస్తుంది జాగ్రత్త అని సూచించారు. నీళ్లు ఎత్తిపోయాలని కోరిన వారా, రాజకీయ ద్వేషంతో కళ్లు మూసుకున్న వారా, ఎవరు బుర్రతక్కువ వారో ప్రజలు చెప్పాలని కేటీఆర్ అడిగారు. 31 నెలలు అయినా హామీలు అమలు చేయలేని చేతగాని వ్యక్తిని ఏమనాలని ప్రశ్నించారు. దేవాదులలో కూడా పూర్తి సామర్థ్యంతో మోటార్లు నడపడం లేదన్న ఆయన బీఆర్ఎస్?పై కోపం ఉంటే ఇష్టం వచ్చినట్లు తిట్టండి కానీ రైతులను ఇబ్బంది పెట్టవద్దని, వారి ఉసురు తీసుకోవద్దని అన్నారు. పంపులు ఆన్ చేయకపోతే కాంగ్రెస్ పార్టీ, సీఎం చరిత్రహీనుడిగా, రైతుద్రోహిగా మిగిలిపోతారు జాగ్రత్త అని హెచ్చరించారు. కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ కక్షతో రుద్దుతున్న కరువు అని రైతుకు గుర్తించాలని కేటీఆర్ వ్యాఖ్యానించారు. నీటి ఎత్తిపోత విషయంలో ప్రభుత్వ వ్యవహార శైలిపై నేతలతో కేసీఆర్ చర్చిస్తున్నారని, రెండు, మూడు రోజుల తర్వాత ఆలోచించి నిర్ణయం తీసుకుందామని అన్నారని కేటీఆర్ చెప్పారు.

**కవిత వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందన**

బీఆర్ఎస్ పార్టీ ఖాతాలో ఉన్న 1400 కోట్లను అమరవీరులకు పంచాలన్న కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందించారు. తాను విన్న ప్రకారం ఇంకో పార్టీ గురించి మాట్లాడినట్లు ఉందని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఎవరైతే ప్రాణాలు తీశారో? ఉసురు పోసుకున్నారో? ఆ పార్టీ కాంగ్రెస్ ఖాతాలో 3000 కోట్లు ఉన్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. ముక్కు నేలకు రాసి చెంపలు వేసుకొని అమరులకు ఇచ్చి ప్రాయశ్చిత్తం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి అన్నట్లు ఉందని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యతగా చేపట్టాలి



స్పష్టం చేశారు. పైలట్ ప్రాజెక్టుగా నక్షాలు లేని 413 ప్రాంతాల్లోని ఐదు గ్రామాల్లో నిర్వహించిన రీ-సర్వేతో 95 శాతం వరకు భూ సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపారు. శుక్రవారం ముఖ్యమంత్రి ములుగుమాడు గ్రామ రైతులకు కొత్త పట్టాదారు పాస్‌బుక్‌లు పంపిణీ చేశారని గుర్తు చేశారు. తొలి విడతలో ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి రీ-సర్వే చేపట్టినట్లు తెలిపారు. రీ-సర్వేకు అవసరమైన అత్యుత్తమ నాణ్యత గల పరికరాలను జిల్లా స్థాయిలో కొనుగోలు చేయాలని, కొనుగోలు ముందు రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్లు భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకుని అవసరమైన సిబ్బంది, పరికరాలు, మౌలిక వసతులు సమకూర్చాలని ఆదేశించారు. ప్రతి నెల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పురోగతిని సమీక్షిస్తామని, మార్చి-2027 నాటికి మూడు విడతల్లో రీ-సర్వే పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రీ-సర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ.50తో పాటు రవాణా, ఇతర ఖర్చుల కోసం మరో రూ.10 చెల్లించి మొత్తం రూ.60 అందజేస్తామని తెలిపారు. చెల్లింపులు వెంటనే జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. విధుల్లో చేరని లైసెన్స్ సర్వేయర్లకు గడువిచ్చి, గడువులోగా చేరని వారి లైసెన్సులు రద్దు చేయాలని ఆదేశించారు. లైసెన్స్ సర్వేయర్లకు బీమా, సామాజిక భద్రత కల్పించే చర్యలు కూడా తీసుకుంటామని వెల్లడించారు. ఒక సర్వే నంబరులో కొంత భూమి మాత్రమే ప్రభుత్వ అవసరాలకు సేకరించినప్పటికీ మొత్తం భూమిని నిషేధిత జాబితాలో ఉంచడం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. సాదాబైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించి నోటీసులు త్వరిత గతిన జారీ చేయాలని సూచించారు. పాలేరు నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో వచ్చిన 6,500 రెవెన్యూ సమస్యల్లో 98 శాతం సమస్యలకు భూ రీ-సర్వేతో శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్‌కే ఇళ్లను ప్రస్తుత స్థితిలోనే లబ్ధిదారులకు అందజేసి, మిగిలిన పనులకు నిధులు విడుదల చేయాలని ఆదేశించారు. నిధులు విడుదలైనా పనులు చేపట్టని చోట్ల బాధ్యులైన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను వెంటనే పూర్తి చేసి గుడిసెల్లో నివసించే కుటుంబాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, మొదటి విడతలో మంజూరు కాని అర్హుల ఇళ్లను కూడా రెండవ విడతలో చేర్చి మంజూరు చేయాలని సూచించారు. ఇసుక, కంకర సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ మాట్లాడుతూలి తొలి విడతలో ఎంపిక చేసిన 70 గ్రామాల్లో భూ రీ-సర్వేను నవంబర్ లోపు పూర్తి చేయాలని, రెండవ విడతలో మరో 70 గ్రామాల్లో మార్చి-2027లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. రీ-సర్వే పూర్తయితే సాదాబైనామా దరఖాస్తుల తిరస్కరణలు గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుందని తెలిపారు. తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వి.పి. గౌతమ్ మాట్లాడుతూలి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో గుడిసెలను గుర్తించిన వాటిలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేసి ఆగస్టు నాటికి రెండు లక్షల ఇళ్ల లక్ష్యాన్ని చేరుకోవాలని, పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్‌కే ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు అప్పగించాలని సూచించారు. సెర్ప్ సీఈవో దివ్య మాట్లాడుతూలి ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల విద్యార్థుల యూనిఫాంలన్నీ స్వయం సహాయక సంఘాల మహిళా టైలర్ల ద్వారానే కుట్టిస్తున్నామని తెలిపారు. టెండర్ ఆలస్యంతో వస్త్రం ఆలస్యంగా వచ్చినప్పటికీ జూలై 15లోపు రెసిడెన్షియల్ బాలికలకు, జూలై 30లోపు బాలురకు యూనిఫాంలు అందించాలని సూచించారు. ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలోని ప్రతివిద్యార్థికి కనీసం ఒక జత యూనిఫాం అందేలా కలెక్టర్లు, డీఆర్‌డీఏ, గురుకులాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా శిక్షణ పొందిన స్వయం సహాయక సంఘాల టైలర్లు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారని తెలిపారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో భూ రీ-సర్వే చేపట్టామని, నాలుగు యంత్రాలను సీఎస్ఆర్ నిధుల ద్వారా కొనుగోలు చేశామని తెలిపారు. గ్రామాల మధ్య సరిహద్దు సమస్యలపై ప్రత్యేక సమన్వయంతో ముందుకు సాగుతున్నామని, భూ రీ-సర్వేపై ప్రజలు ఎంతో సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. సర్వే అనంతరం నోటీసులు జారీ చేస్తుండగా ఇప్పటివరకు కుటుంబ వివాదాలు మినహా పెద్దగా అభ్యంతరాలు రాలేదన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీఓ ఎన్. శ్రీనివాస్, తహసీల్దార్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రిమినల్ మనస్తత్వం ఉండేవారు సోషల్ మీడియాను

వేసుకోగలరన్నారు. గొడ్డలి పార్టీ అధినేత కుటుంబ చరిత్ర మొత్తం నేర స్వభావమే అన్న తెలుగుదేశం అధినేత, తాత ముత్తాతల నుంచీ ఇదే వైఖరి కొనసాగుతోందని అన్నారు. ఉన్నత చదువులు చదువుకున్న ఐఏఎస్?ల జీవితాలు సైతం ఈ కుటుంబం వల్ల బలయ్యాయని, ఆ పార్టీ నేతల చరిత్ర కూడా అలాగే తయారవుతోందని వివరించారు. రాష్ట్రానికి పరిశ్రమలు రాకుండా చేసేందుకే, ప్రజలు నవ్వుకుంటున్నా మావిగన్ పేరుతో పారిశ్రామికవేత్తల్ని గొడ్డలి పార్టీ అధినేత కన్ఫ్యూజ్ చేయాలనుకుంటున్నారని విమర్శించారు. జగన్ ఎన్ని కుట్రలు పన్నినా భోగాపురం విమానాశ్రయం అయిపోయిందన్న చంద్రబాబు పోలవరం, వెలుగొండ, అమరావతి కూడా పూర్తి అవుతున్నాయని తెలిపారు.

### బ్రాహ్మణి స్టీల్స్?తో ఓబుళాపురం మైనింగ్ బ్లాక్

బ్రాహ్మణి స్టిల్స్ దోపిడీ కథ భూముల స్వాధీనంతో ఆగలేదని చంద్రబాబు స్పష్టం చేశారు. బ్రాహ్మణి స్థలం సమస్యకే ప్రస్తుతానికి చెక్ పడినా, దీనికి లింక్ అయి ఉన్న ఓబుళాపురం అంశం ఇంకా పెండింగ్‌లో ఉందన్నారు. బ్రాహ్మణి స్టీల్స్ వల్ల ఓబుళాపురం మైనింగ్ బ్లాక్ అయిందని ఇవి బ్లాక్ కాకుండా ఉంటే రాష్ట్రానికి ఎన్నో ఏళ్ల నుంచి భారీ పెట్టుబడులు వచ్చేవని తెలిపారు. విశాఖ బాక్సైట్‌ను కూడా ఇలాగే చేశారన్నారు. ఇలాగే పెండింగ్‌లో ఉన్న లేపాక్షి భూముల సమస్యకు కూడా త్వరలోనే పరిష్కారం లభిస్తుందన్నారు. ఇవన్నీ కొనసాగి ఉంటే నాలుగు సిమెంట్ ఫ్యాక్టరీలతో పాటు భారీగా అనుబంధ పరిశ్రమలు వచ్చి ఉపాధి అవకాశాలు లభించేవని తెలిపారు. పెద్దఎత్తున భూమి అందుబాటులో ఉండటమే పెట్టుబడులు రావటానికి పెద్ద సానుకూలత అన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రావటం గొడ్డలి పార్టీ అధినేతకు ఇష్టం లేదన్న చంద్రబాబు రూ.లక్షల కోట్ల రాష్ట్ర సంపదను దోచుకునేందుకు అభివృద్ధికి అడ్డుకట్ట వేశారని ధ్వజమెత్తారు. కేవలం తనకు ఎక్కడ పేరు వస్తుందోననే అక్కసుతో ప్రతిదీ అడ్డుకోవాలని చూస్తున్నారని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

### విష ప్రచారం కట్టడికి కఠిన చర్యలు

సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననాన్ని ఖచ్చితంగా అడ్డుకోవాల్సిందేనని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇంట్లో మహిళలు, కుటుంబసభ్యుల్ని కించపరిచేందుకు సోషల్ మీడియాను వేదిక చేసుకుంటుంటే ఉపేక్షించాలా అని నిలదీశారు. వాట్సాప్ యూజర్ నేమ్?తో పాటు ఇతర సాంకేతిక అంశాలు పరిశీలించి విష ప్రచారం కట్టడికి కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 22ఏ భూ సమస్యల పరిష్కారానికి దృష్టి పెట్టామన్నారు. భూ క్రయ విక్రయాలు పక్కన పెడితే రైతుకు కనీసం యూరియా కూడా రాని దుస్థితి 22ఏ వల్ల ఉందని అన్నారు. గొడ్డలి ప్రభుత్వం లక్షల ఎకరాల 22ఏలో పెట్టి ప్రజల జీవితాలతో ఆడుకుందని సీఎం మండిపడ్డారు. అనంతపురం ఘటనపై తమ నేతలు ట్రాప్?లో పడకుండా అప్రమత్తమయ్యామన్నారు. ప్రత్యర్థి క్రిమినల్ నేపథ్యం అందరికీ తెలిసిందేనన్న చంద్రబాబు, హింస కుట్రను బహిర్గతం చేయటంతో పాటు, అరాచకం జరగకుండా అడ్డుకున్నామన్నారు. పశ్చిమాసియా యుద్ధ ప్రభావం ఇప్పట్లో తగ్గేలా లేదని అన్నారు. సంక్షోభం ఇంకా పెరిగేటట్టే ఉందని అన్నారు. కొందరి విధానాల వల్ల ప్రపంచమంతా మరింత సంక్షోభంలోకి కూరుకుపోయేలా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు.



# కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ సూచనలే పాటిస్తాం

- కిలాడీల కమిటీ సూచనలు పాటించం
- కాళేశ్వరం అంశంపై సీఎం రేవంత్ రెడ్డి మీడియా సమావేశం

**టి మీడియా , జూలై 11, హైదరాబాద్ బ్యూరో:** కాళేశ్వరంపై బీఆర్ఎస్ నేతలు అవాస్తవాలు మాట్లాడుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని 3 బ్యారేజీల్లో నీరు నింపకూడదని ఎన్డీఎస్ఏ తెలిపిందని, ఆ నివేదిక మేరకే కమిటీ వేసి బ్యారేజీల పునరుద్ధరణకు యత్నిస్తామని తెలిపారు. బ్యారేజీలు పునరుద్ధరించే వరకు గేట్లు ఎత్తి ఉంచాలని ఎన్డీఎస్ఏ ఆదేశించిందని, ఒకవేళ గేట్లు ఎత్తకుండా మూసివేస్తే బ్యారేజీలు పూర్తిగా దెబ్బతింటాయని, గేట్లు దించకుండా అక్కడ నీళ్లు లిఫ్ట్ చేయడం కుదరదని తెలిపారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు.

కాళేశ్వరానికి శ్రీపాద ఎల్లంపల్లి గుండెకాయ అయితే మేడిగడ్డ వెన్నెముక రేవంత్‌రెడ్డి తెలిపారు. మేడిగడ్డ వద్ద బ్యారేజీ నిర్మాణం భారమవుతుందని గతంలోనే ఇంజినీర్లు చెప్పారని, నాడు భారమవుతుందని చెప్పిన ఇంజినీర్లే ఇప్పుడు సన్నాయినొక్కులు నొక్కుతున్నారని మండిపడ్డారు. ఆ ఇంజినీర్లను జైలుకు పంపనందువల్లే ఇవాళ ఇలా మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. .

### అందుకే మంత్రి పదవి అడుగుతున్నారు

ప్రభుత్వం ముందు రెండు కమిటీలు ఉన్నాయని, ఒకటి కేంద్ర ప్రభుత్వం వేసిందయితే, మరొకటి కిలాడీ కమిటీ. అందులో కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, ఈటల సభ్యులని అన్నారు. బ్యారేజీల పునరుద్ధరణ అంశంలో ఎన్డీఎస్ఏ కమిటీ సూచనలు పాటించాలని నిర్ణయించాలని, కిలాడీల కమిటీ సూచనలు పాటించబోమని స్పష్టం చేశారు. మామ గుడిని మింగితే అల్లుడు గుడిలో లింగాన్ని మింగే రకమని, హరీశ్‌రావు లంచాలు బొక్కారని విమర్శించారు. కమీషన్లు వసూలు చేసిన సంగతి కేసీఆర్‌కు తెలియడం వల్లే ఏడాది పాటు మంత్రి పదవి ఇవ్వలేదని ఆరోపించారు. అందుకే 3 నెలలు మంత్రి పదవి ఇవ్వాలని హరీశ్‌రావు అడుగుతున్నారని, పాత కమీషన్లు రాబట్టుకునేందుకే మంత్రి పదవి అడుగుతున్నారని ఎద్దేవా చేశారు.

### ఈటల కూడా అందులో చేరారు

ఆంధ్రా వాళ్ల మోచేతి నీళ్లు తాగి బతికే హరీశ్‌రావు బతుకు ఒక బతుకేనా అని నిలదీశారు. గురువు కళ్లలో ఆనందం కోసం నేను నీళ్లు వదిలాను అని నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పట్టిసీమ కట్టిందే బీఆర్ఎస్ హయాంలో కదా?, పట్టిసీమ కట్టి 105 టీఎంసీలు తరలించినప్పుడు హరీశ్‌రావు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.

తెలివి తక్కువ మాటలు, అతితెలివి మాటలు మాట్లాడుతున్నారని, వాళ్లు బందిపోటు దొంగలకంటే ప్రమాదకరమని, ఇప్పుడు ఈటల కూడా అందులో చేరారని అన్నారు నీళ్లను ఎత్తిపోయాలని ఈటల రాజేందర్ కోరుతున్నారని, ప్రాజెక్టులను ఎన్డీఎస్ఏకు అప్పగిస్తామని, నీళ్లు ఎత్తిపోయాలని ఎన్డీఎస్ఏను కోరండని తెలిపారు. మేమయితే నీళ్లు ఎత్తిపోయమని, అలా చేస్తే భద్రాచలం మునుగుతుందని వెల్లడించారు. ఆ నీళ్లను ఎలా ఒడిసిపడతాం ఎన్డీఎస్ఏ గతంలో ఎన్నడూ క్షేత్రస్థాయిలో పని చేయలేదని బీఆర్ఎస్ చెబుతోందని, 2021 సంవత్సరానికి ముందు ఎన్డీఎస్ఏ క్షేత్ర స్థాయిలో పని చేసేందుకు చట్టం లేదని తెలిపారు. ఆ తరువాత మేడిగడ్డను సందర్శించి అందులో నీటి నిల్వ సాధ్యం కాదని చెప్పిందని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడు బ్యారేజీల్లో నీరు నింపకూడదని తెలిపిందని అన్నారు. .ఎన్డీఎస్ఏ, సీడబ్ల్యూసీ అనుమతి మేరకే బ్యారేజీల పునరుద్ధరణకు యత్నిస్తామని తెలిపారు. నీళ్లు పారుతున్నంత మాత్రాన వాటిని వినియోగించుకోలేమని అన్నారు. పారే నీళ్లను వినియోగించుకునేందుకే బ్యారేజీలు నిర్మించారని, ఇప్పుడు బ్యారేజీలే కుంగిపోతే ఆ నీళ్లను ఎలా ఒడిసిపడతామని ప్రశ్నించారు. మేడిగడ్డలో 5 టీఎంసీలు ఉంటేనే కన్నెపల్లి పంప్‌హౌస్ వద్ద నీటిని ఎత్తిపోయగలమని తెలిపారు. బ్యారేజీలు పునరుద్ధరించే వరకు గేట్లు ఎత్తి ఉంచాలని ఎన్డీఎస్ఏ ఆదేశించిందని, ఒక వేళ గేట్లు ఎత్తకుండా మూసేస్తే బ్యారేజీలు పూర్తిగా దెబ్బతింటాయని, బ్యారేజీ గేట్లు దించకుండా అక్కడ నీళ్లు లిఫ్ట్ చేయడం కుదరదని వెల్లడించారు.